



పాత్రికేయ వృత్తిలో
అక్షర రేఖ 9440231967 7989694528


# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక


Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

బుధవారం 25 ఫిబ్రవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8





## నేటి నుంచి మోదీ ఇజ్రాయెల్ పర్యటన

- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో అనేక అంశాలపై సంప్రదింపులు జరపడంతోపాటు ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో సమావేశం కానున్నారు
- రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై ప్రధానమంత్రుల ప్రతినిధి బృందాలు విస్తృతంగా చర్చించనున్నాయి
- నెతన్యాహు బుధవారం రాత్రి ఏర్పాటు చేయనున్న వ్యక్తిగత విందులో మోదీ పాల్గొంటారు.

5


# దేవాదుల.. ఎన్నాళ్లిలా?

- 25 ఏళ్లు గడిచినా ఇంకా పూర్తికాని ఎత్తిపోతల పథకం
- భూసేకరణ సమస్య, నిధుల కొరతతో నిలిచిన చివరి 9 శాతం పనులు
- రూ. 6,016 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిన అంచనాలు
- తక్షణమే రూ.4,312 కోట్లు అవసరమైనా మంత్రివర్గ భేటీలో దక్కని ఆమోదం



వరంగల్

జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం (జేసీఆర్‌డీఎల్‌ఐఎస్) నిధుల గండం నుంచి బయటపడటం లేదు. 2001లో శంకుస్థాపన జరిగి 2004 నుంచి పనుల్లో వేగం పెరిగినా 25 ఏళ్లు గడిచినా ఇంకా పూర్తి కావడం లేదు. ఇరిగేషన్ అధికారులు చెబుతున్న ప్రకారం ఇప్పటివరకు సుమారు రూ. 14,188 కోట్లు ఖర్చు చేయగా 91 శాతం మేర పనులు పూర్తయ్యాయి. సుమారు 3 వేల ఎకరాల భూసేకరణ పూర్తికాక నాలుగేళ్లగా అంచనాలు పెరిగిపోతున్నాయి. రూ. 6,016 కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు అంచనాలు ఏకంగా రూ. 18,500 కోట్లకు పెరిగాయి. తక్షణమే రూ.4,312 కోట్లు అవసరమవగా ప్రాజెక్టు కోసం సోమవారం ప్రతిపాదించిన నిధులకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించలేదు. దేవాదుల ప్రాజెక్టు పూర్తికి మూడో దశలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణే ఇప్పుడు అసలు సమస్యగా ఉంది. సీఎం, మంత్రులు ఎన్నిసార్లు సమీక్షలు జరిపినా భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగడంలేదు. మొత్తంగా 33,224 ఎకరాలకుగాను 30,268 ఎకరాలు సేకరించారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, తపాసుపల్లి, ఆలేరు, పాలకుర్తి, నర్సంపేట, వర్ధన్నపేట తదితర ప్రాంతాల్లో 2,956 ఎకరాల వరకు సేకరిస్తేనే పైపులైన్, ఇతరత్రా పనులు సాగనున్నాయి. రోజురోజుకు భూముల ధరల పెరుగుతున్న నేపథ్యంలో రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించడం, కోర్టుకు వెళ్లడం లాంటి కారణాల వల్ల ఏళ్లుగా భూసేకరణ జరగడం లేదు. దీనికితోడు నిధుల లేమి కారణంగా నీటిపారుదలశాఖ నిస్సహాయంగా ఉండిపోవడం వల్ల 9 శాతం పెండింగ్ పనులు జరగక భారీ ప్రాజెక్టు కాస్తా నేటికీ పెండింగ్ జాబితాలో - మిగతా 2లో




## బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

- దేశవ్యాప్తంగా అందించనున్న కేంద్రం
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు చర్యలు
- 14 ఏళ్ల వయసున్న బాలికలకు సింగిల్ డోస్ గార్డాసిల్

## ఏపీని నియంత్రించండి




- శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీళ్ల విడుదల చేసుకునే అవుట్‌లెట్లను అధీనంలోకి తీసుకోండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ
- ఏపీ వాటా ఎప్పుడో ముగిసినా ఇంకా కొనసాగిస్తోంది
- అనధికారికంగా శ్రీశైలంలో జలవిద్యుదుత్పత్తి జరుపుతోంది

## కేరళ.. ఇక కేరళం

- ప్రజా సాధికారతకు కేంద్రం 'సేవా తీర్థ్'
- జనపనార మద్దతు ధర రూ.275 పెంపు
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

5



## మావోయిజం ఎప్పటికీ ముగియదు



- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది
- సాయుధ పోరాటం ముగిసిందని కూడా చెప్పలేం..
- లొంగుబాటు అనంతరం మీడియాతో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి
- మా సిద్ధాంతాల స్ఫూర్తితో త్వరలో రాజకీయాల్లోకి వస్తాం
- చట్టబద్ధంగా సమస్యలపై పోరు కొనసాగిస్తాం

హైదరాబాద్

మావోయిజం ఎప్పటికీ అంతం కాదని మంగళవారం లొంగిపోయిన మావోయిస్టులు అన్నారు. తాము అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతాన్ని వీడి బయటికి వచ్చామని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చి చట్టబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాడతామని ప్రకటించారు. డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన అనంతరం తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలు మీడియాతో మాట్లాడారు. మీడియా అడిగే అన్ని ప్రశ్నలకు మరోసారి సుదీర్ఘంగా సమాధానమిస్తామని చెప్పారు. ఇప్పుడు వెంటనే చేసే వ్యాఖ్యానాలు అనవసరమైన చర్చకు దారితీసే అవకాశం ఉందన్నారు.

**వ్యక్తిగత జీవితం కోసం కాదు: తిరుపతి**

'నేను అనారోగ్య కారణాలతో అజ్ఞాతం వీడి బహిరంగ జీవితంలోకి రావాలని నిర్ణయం తీసుకున్నా. - మిగతా 2లో



## రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన

5

## చిరకాల వాంఛ నెరవేర్చారు



- ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు సంఘాల నేతల ధన్యవాదాలు

హైదరాబాద్

తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపు, రూ.1,056 కోట్ల మూలనిధితో ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన నేపథ్యంలో.. ఉద్యోగ, పింఛనుదారుల - మిగతా 2లో

# మావోయిజం ఎప్పటికీ ముగియదు

-మొదటిపేజీ తరువాయి
వ్యక్తిగత జీవితాన్ని కొనసాగించడం కోసం మాత్రం కాదు. ప్రజల సమస్యలపై చట్టబద్ధ పద్ధతుల్లో, లీగల్ ఫ్రేమ్ వర్క్‌లో పని చేయాలని నిర్ణయించుకున్నా. అంటే రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని అర్థం. రాజకీయాల్లో ప్రవేశించి ప్రజా సమస్యలపై పోరాడాలని భావిస్తున్నా. దశాబ్దాల తరబడి నేను నమ్మిన సిద్ధాంతాన్నే మార్గదర్శకంగా తీసుకుని పనిచేస్తా. ప్రస్తుతం మీడియా అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. ఏది మాట్లాడినా అపార్థాలకు దారి తీసే ప్రమాదం ఉంది. అది నా రాజకీయ భవిష్యత్తుకు సమస్య కాకూడదని భావిస్తున్నా. మరోసారి మిమ్మల్ని (మీడియాను) కలిసి అన్ని వివరాలు వెల్లడిస్తా..'అని తిరుపతి అలియాస్ దేవ్‌జీ చెప్పారు.
ప్రజా పోరాటాల వెనుక నిలబడతాం: రాజిరెడ్డి
మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిజం ఎప్పుడూ ముగియదు. ప్రపంచ వ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. సాయుధ పోరాటం ముగిసిందని చెప్పలేము. ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టపరిధిలో పని చేయాలని ఆలోచిస్తున్నాం. ఇన్నాళ్ల ఉద్యమంలో పొందిన అవగాహనతోనే ముందుకు వెళతాం. అవకాశాల మేరకు ప్రజల పోరాటాల వెనుక నిలబడతాం. కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిపై ప్రభుత్వంతో చర్చిస్తాం...'అని పేర్కొన్నారు.

**సమీప బంధువు ప్రోద్బలంతో..**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ 1996లో 10వ తరగతి చదువుతున్న సమయంలోనే ఆర్‌ఎస్‌యూలో చేరారు. 1998 డిసెంబర్‌లో తన సమీప బంధువు బడె నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకర్ ప్రోద్బలంతో పీపుల్స్‌వార్ గ్రూప్‌లో చేరి అ/?ఇతంలోకి వెళ్లారు. దామోదర్ ఏటూరునాగారం–– మహాదేవపూర్ ప్రాంత మహిళా దళం, కొత్తగూడెం ––పాల్వంచ ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2000లో ఏటూరునాగారం దళంలో డిప్యూటీ కమాండర్‌గా పదోన్నతి పొందారు. 2019లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సైనిక వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. 2025 జనవరిలో టీఎస్‌సీ కార్యదర్శిగా పదోన్నతి పొంది అదే హోదాలో లొంగిపోయారు. 2001లో ఏటూరునాగారం దళంలో సభ్యురాలైన ఎట్టి నర్సమ్మ అలియాస్ సబితను వివాహం చేసుకున్నారు. 2012లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందగా.. 2016 అక్టోబర్‌లో చర్ల కమిటీలో పనిచేస్తున్న మడకం కోసి అలియాస్ రజితను వివాహం చేసుకున్నారు. 2022లో తెలంగాణ పోలీసులు ఈమెను అరెస్టు చేయగా ప్రస్తుతం జైల్లో ఉన్నారు.

**ఎల్ఎల్‌బీ చదువుతూ ఆర్ఎస్‌యూలోకి..**
ఏపీలోని గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరుకు చెందిన నూనె నర్సింహారెడ్డి నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో రిటైర్డ్ లెక్చరర్ జంధ్యాల రవీంద్రనాథ్ నాయకత్వంలో 1987లో ఆర్ఎస్‌యూలో చేరారు. 1990లో దుర్గి దళానికి ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. 1993లో కమాండర్‌గా, 1995లో ఏపీ సౌత్ కోస్టల్ బెల్ట్ కమిటీలో, 1998 నుంచి 2001 వరకు డివిజనల్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2002లో విజయవాడలో పోలీసులు అరెస్టు చేయగా 2004లో విడుదలయ్యారు. 2005లో ఏఓబీఎస్‌జెడ్‌సీకి బదిలీ అయ్యారు. 2010లో మళ్లీ అరెస్టయి 2014లో విడుదలయ్యారు. 2020లో డీకేఎస్‌జెడ్‌సీ బెటాలియన్ పొలిటికల్ ఎడ్యుకేషన్ అడ్వైజర్‌గా పనిచేశారు. 2025 మే లో తెలంగాణ రాష్ట్ర కమిటీకి బదిలీ అయ్యారు.

**ఇంటర్ నుంచే ఉద్యమాల వైపు..**
జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా అలియాస్ సంజీవ్.. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న సమయంలోనే విప్లవ రాజకీయాలకు ఆకర్షితులయ్యారు. 1982లో పీపుల్స్‌వార్‌లో చేరారు. 1987 అక్టోబర్ వరకు సిరోంచా ప్రాంత సాయుధ దళ కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1989 ఏప్రిల్ నాటికి డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 1993లో ఉత్తర గడ్చిరోలి సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా, 1995లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందారు. 2001లో జరిగిన పార్టీ 9వ మహాసభల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎం) సభ్యుడిగా నియమితులయ్యారు. 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎం) ఇన్‌చార్జిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా (పీబీఎం) ఎన్నికయ్యారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను లొంగిపోయిన అనంతరం 'అభయ్' పేరుతో పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. మావోయిస్టు పార?టలో అత్యంత కీలకమైన ప్రధాన కార్యదర్శిగా అధికారికంగా ప్రకటించనప్పటికీ ఆ మేరకు గుర్తింపు పొందారు. దేవ్‌జీ భార్య అరికె జైనీ అలియాస్ సృజన కాసన్సూర్ అటవీ ప్రాంతంలో 2020లో మృతి చెందారు.

**ఆర్ఎస్‌యూ నుంచి సెంట్రల్ కమిటీ వరకు**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లె గ్రామానికి చెందిన మల్లా రాజిరెడ్డిది (76) వ్యవసాయ కుటుంబం. తండ్రి వెంకట్‌రెడ్డి, తల్లి రాజమ్మ కాగా ఒక తమ్ముడు ఉన్నాడు. ఈయన ఆర్ఎస్‌యూ నుంచి సెంట్రల్ కమిటీ సభ్యుడి స్థాయికి ఎదిగారు. 1971లో ఇంటర్ పూర్తి చేసి 1974లో ఆర్ఎస్‌యూలో చేరారు. 1976లో కోరుట్ల, జగిత్యాలలో నమోదైన పలు కేసుల్లో రాజిరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. 1978 నుంచి 1980 వరకు గోదావరిఖని బొగ్గు గనుల ప్రాంతంలో ఆర్గనైజర్‌గా పని చేశారు.
1982లో పీపుల్స్‌వార్‌లో చేరారు. ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం ఏరియా డివిజనల్ కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందారు. 1988లో ఆదిలాబాద్ సబ్ జైలు నుంచి పారిపోయి అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు.1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి మార్గనిర్దేశం చేసే బాధ్యతలు నిర్వహించారు. తర్వాత పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందారు. 2022లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌చార్జిగా నియమితులై ప్రస్తుతం అదే హోదాలో లొంగిపోయారు.

# గాంధీ కుటుంబానికిచ్చే రూ.వెయ్యి కోట్లు రేవంత్‌రెడ్డికి ఎక్కడివి?

ఆదిలాబాద్



గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాహాటంగా ప్రకటిస్తుంటే.. దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ విభాగాలు ఏం చేస్తున్నాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా ఇతర పార్టీ నేతలను మంగళవారం ఆయన మాజీ మంత్రులు జోగు రామన్న, గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సంజయ్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పలతో కలిసి పరామర్శించారు. అనంతరం అక్కడే మీడియా సమావేశంలో మాట్లాడారు. "రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని స్వయంగా ప్రధానమంత్రి పేర్కొన్నా.. భాజపా నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? కాంగ్రెస్‌కు రక్షణ కవచంలా భాజపా ఎందుకు ఉంటోంది? క్యాతనపల్లిలో భారాస–కూటమికి పూర్తి ఆధిక్యత ఉన్నా సీఎం సూచనలకు, మంత్రి దురాగతానికి అధికార యంత్రాంగం వత్తాసు పలికింది. రాష్ట్ర మంత్రి చెక్కు రూపంలో ఒక్కో భారాస కౌన్సిలర్‌కు రూ.3 కోట్ల ఆఫర్ ఇచ్చినా లొంగిపోకుండా నిబద్ధతతో ఉన్న చరిత్ర మాది. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి మొన్న.. 'మాకు రెడ్ బుక్ ఉంటది.. ఖాకీ బుక్ ఉంటద'ని పెద్దపెద్ద సినిమా డైలాగులు చెప్పారు. కానీ పోలీసులను తీవ్రంగా దుర్భాషలాడిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసులు పెట్టరు. అదే మాదిరి మాట్లాడిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై కేసు పెట్టే ధైర్యంలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో భాజపా ప్రభుత్వాలు ఉన్నాయని భయపడుతున్నారా? ప్రతిపక్షంలో ఉన్నందుకు భారాస నేతలపై కేసులు పెడతారా? డీజీపీ..గుర్తుపెట్టుకోండి. మరో రెండేళ్లలో భారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అరాచకాలకు పాల్పడే అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏ కలుగులో దాగినా వదిలిపెట్టకుండా బయటకు తీసి న్యాయ స్థానంలో నిలబెడతాం. ఎన్నికల కమిషన్ క్యాతనపల్లి, ఖానాపూర్, ఇబ్రహీంపట్నంలలో వెంటనే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుంచి వస్తున్న ఆయనకు నిర్మల్, నేరడిగొండలలో భారాస శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆదిలాబాద్‌లో మావల బైపాస్ నుంచి జిల్లా జైలు వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ ఆదిలాబాద్‌లోని ఐటీ టవర్‌ని సందర్శించారు.

# కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ సమీపంలో అంతర్జాతీయ స్థాయి అధునాతన పండ్ల మార్కెట్ రాబోతుంది. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట మండలం కోహెడలో ఈ అంతర్జాతీయ మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నారు. కోహెడ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబరు 167లో ఔటర్ రింగ్‌రోడ్డును ఆనుకొని ఉన్న విలువైన 239 ఎకరాల స్థలాన్ని అంతర్జాతీయ స్థాయిలో పండ్లు, పూలు, పాల ఉత్పత్తుల మార్కెట్ కోసం కేటాయిస్తూ సోమవారం రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి అవసరమైన పండ్లు, పాల ఉత్పత్తులతో పాటు డ్రైఫ్రూట్స్, ఉల్లిగడ్డలను ఈ మార్కెట్ ద్వారానే అందుబాటులోకి తెచ్చే విధంగా అంతర్జాతీయ హంగులతో తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కోసం ఔటర్ రింగ్‌రోడ్డు ఆవల సంఘీ టెంపుల్‌కు వెళ్లే దారిలో కేటాయించిన 170 ఎకరాల స్థలాన్ని టీజీఐఐసీకి అప్పగించి, కొత్త స్థలాన్ని ఎంపిక చేసింది. మార్కెటింగ్ శాఖ ఈ స్థలంలోని గుట్టలు, చెట్లు తొలగించి అభివృద్ధి చేసేందుకు రూ.9 కోట్ల వరకు వెచి?చంచినట్టు సమాచారం. ఆ మొత్తాన్ని టీజీఐఐసీ నుంచి రికవరీ చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ భావిస్తోంది. కొత్తగా కేటాయించిన 239 ఎకరాల భూమి ఔటర్ రింగ్‌రోడ్డును ఆనుకొని ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి పండ్లు, ఇతర ఉత్పత్తులను తీసుకొచ్చే వాహనాల రాకపోకలకు, హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలకు వాహనాల రవాణాకుఉపయుక్తంగా ఉంటుంది.



**గడ్డి అన్నారం మార్కెట్‌కు కొనసాగింపుగా...**
హైదరాబాద్‌లోని కొత్తపేటలో దశాబ్దాల పాటు కొనసాగిన 'గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్'ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం నగరం వెలుపలికి తరలించాలని నిర్ణయించింది. ఈ మార్కెట్ వల్ల నగరానికి ట్రాఫిక్ సమస్యలు అధికం కావడంతో దాన్ని తరలించి, ఆ భూమిని వైద్య సేవల కోసం 'టిమ్స్'నిర్మాణానికి కేటాయించింది. అప్పటి నుంచి బాటసింగారంలోని 30 ఎకరాల విస్తీర్ణంలోని అద్దె షెడ్లలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కొనసాగుతోంది.
కొత్తపేట నుంచి బాటసింగారంకు తాత్కాలికంగా మార్కెట్‌ను తరలించినా, అది కేవలం 30 ఎకరాల విస్తీర్ణంలోనే కొనసాగుతుండడంతో స్థలం సరిపోక, వ్యాపారం సాగడం లేదు. దీంతో 330 మంది ఏజెంట్ల స్థానంలో కేవలం 100 మంది మాత్రమే వ్యాపారం నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి మార్కెట్ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రయత్నాలు కొనసాగుతున్నా, కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వ్యాపారులకు, చిల్లర వర్తకులకు అందుబాటులో ఉండేలా ఈ స్థలాన్ని ఎంపిక చేసినట్టు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి 'సాక్షి'కి తెలిపారు.

**500 మందికి పైగా ఏజెంట్లు..**
విశాలమైన మార్కెట్లు.. కోల్డ్ స్టోరేజీలు పీపీపీ మోడల్‌లో ప్రైవేట్ నిర్మాణ సంస్థల సహకారంతో మార్కెట్‌ను నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నా, ఇతర వ్యాపారాల తరహాలో నిర్మాణ సంస్థలకు లాభాలు వచ్చే పరిస్థితి లేక, నిర్మాణ సంస్థలు ముందుకు రాకపోవచ్చని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కమీషన్ ఏజెంట్లకే అక్కడి స్థలాలను 33 ఏళ్ల లీజు పద్ధతిన కేటాయించి అభివృద్ధి చేయాలని యోచిస్తున్నారు. ఇప్పుడున్న 330 మంది కమీషన్ ఏజెంట్లకు తోడుగా మరికొందరిని ఎంపిక చేసి, మార్కెట్ రేటు ప్రకారం 33 ఏళ్లకు స్థలాలను లీజుకు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.
ఇక్కడ విశాలమైన మార్కెట్లు, రోడ్లతోపాటు కోల్డ్ స్టోరేజీలు, వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని భావిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా సీఫుడ్స్, డ్రైఫ్రూట్స్, ఉల్లిగడ్డలు, మామిడితోపాటు అన్ని రకాల సీజనల్ పండ్లకు ప్రధాన మార్కెట్‌గా కోహెడ మార్కెట్‌ను తీర్చిదిద్దనున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

## దేవాదుల.. ఎన్నాళ్లిలా?

-మొదటిపేజీ తరువాయి
కొనసాగుతోంది.

**అధికార, ప్రతిపక్షాలకు వేదికగా 'దేవాదుల'...**
గతేడాది యాసంగి నుంచి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన దేవన్నపేట తదితర పంపుహౌస్‌లలో మోటార్లు ఆన్ కాకపోవడంతో మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. దీంతో ఆ మర్నాడే దేవన్నపేట పంపుహౌస్ మోటార్లను అధికారులు ఆన్ చేయగా సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి తుపాకులగూడెం వద్ద ఇన్‌టేక్ వెల్‌ను సందర్శించి సమీక్షించారు. జూన్ 2లోగా భూసేకరణకు రూ. 600 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మినీ కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు దేవాదుల కోసం నిధుల ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోలేదు.

## చిరకాల వాంఛ నెరవేర్చారు

-మొదటిపేజీ తరువాయి
సంఘాల నేతలు మంగళవారం పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలను పొందే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అవకాశం లభించడం నిజంగా వరమని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, పి.దామోదర్‌రెడ్డి(పీఆర్‌టీయూ), చావా రవి(యూటీఎఫ్), కె.వెంకటేశ్వర్లు(టీఎన్జీవో), ఉపేందర్‌రెడ్డి(టీజీవో), జి.సదానందగౌడ్(ఎస్టీయూ), దామోదర్‌రెడ్డి, ఉమాదేవి(పెన్షనర్ల సంఘం), వంగ రవీందర్‌రెడ్డి, కె.గౌతమ్‌కుమార్(రెవెన్యూ), గిరి శ్రీనివాస్‌రెడ్డి (సెక్రటేరియట్), ఖాదర్(ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ సంఘం), టి.లక్ష్మణ్(ఎక్సైజ్), తెలంగాణ ఉద్యోగుల ఐకాస చైర్మన్ వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ(డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్.రాములు, రమేష్ పాక, సీహెచ్ శ్రీనివాస్(తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్), బాణాల రాంరెడ్డి, వి.భిక్షం(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), డా.నిర్మల, ఎల్.దశరథ్(టీజీసీపీఎస్ఈయూ), గరికె ఉపేందర్‌రావు(జీపీవో), సుగంధిని (హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌డబ్ల్యూ), భూమేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**పదోన్నతులు కల్పించండి: ట్రెసా**
రెవెన్యూ శాఖలో సుమారు 150 మంది తహసీల్దార్లు 10–12 సంవత్సరాలకు పైగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని, దాంతో శాఖలో దిగువ స్థాయి అధికారుల ప్రమోషన్లు కూడా ఆగిపోయాయని ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్న తహసీల్దార్లకు అడ్‌హాక్ ప్రమోషన్లు మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో దాదాపు 632 మంది ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్లను కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వేతన సవరణ చేయాలని, 61ఏళ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, చనిపోయిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలనిసీఎంకి ట్రెసా విజ్ఞప్తి చేసింది.

**సీఎం దృష్టికి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్య**
రాష్ట్రంలోని రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐకాస చైర్మన్ వి.లచ్చిరెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని లచ్చిరెడ్డి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఉద్యోగులకు అన్ని రకాలుగా దోహదపడేలా ఆదర్శవంతమైన ఆరోగ్య, బీమా పథకాలను ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యోగుల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీని నియంత్రించండి




హైదరాబాద్

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఇప్పటికే వాటాకి మించి నీళ్లను వాడుకున్న ఏపీని.. మళ్లీ వరదలు వచ్చే వరకు నీళ్లు తీసుకోకుండా తక్షణమే నిలువరించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు తెలంగాణ విజ్ఞప్తి చేసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో మిగిలి ఉన్న నిల్వలు పూర్తిగా తమ రాష్ట్ర వాటా జలాలేనని, తమ రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాల కోసం ఆ నిల్వలను పరిరక్షించాలని కోరింది. ఇందులో భాగంగా శ్రీశైలం, సాగర్‌పై ఉన్న ఏపీకి సంబంధించిన జలవిద్యుత్ కేంద్రాలతోపాటు ఆ జలాశయాల నుంచి ఆ రాష్ట్రం నీళ్లను తరలించుకునే అవుట్‌లెట్లను తక్షణమే తమ నియంత్రణలోకి తీసుకోవాలని కృష్ణా బోర్డుకు సూచించింది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) ఓవీ రమేశ్ బాబు ఈ నెల 21న కృష్ణా బోర్డు చైర్మన్‌కు లేఖ రాశారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, మల్యాల, ముచ్చుమర్రి అవుట్‌లెట్లతోపాటు శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రం, నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాల్వతోపాటు సాగర్ కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రం ద్వారా ఏపీ నీళ్లను తరలించుకుంటోందని, వాటన్నింటినీ తక్షణమే తన అదీనంలోకి తీసుకోవాలని కోరింది.

**వాటాకి మించి ఏపీ వాడకం**
ప్రస్తుత నీటి సంవత్సరంలో ఈ నెల 19 నాటికి ఏపీ 697.7 టీఎంసీల (77.84శాతం)ను తరలించుకోగా, తాము కేవలం 198.64 టీఎంసీల (22.16శాతం)ను తరలించుకున్నట్టు లేఖలో తెలంగాణ పేర్కొంది. ఇప్పటికే ఏపీ తమ వాటాకి మించి 28.64 టీఎంసీలను అధికంగా వాడుకున్నట్టు తెలిపింది. శ్రీశైలం, సాగర్ నుంచి తాము 157.239 టీఎంసీలను వాడుకోవడానికి హక్కులు కలిగి ఉన్నామని స్పష్టంచేసింది. దీనిపై గతంలోనే పలుమార్లు లేఖలు రాసిన విషయాన్ని తెలంగాణ గుర్తు చేసింది. ఏపీ నీటి వాడకాన్ని ఆపకపోగా, శ్రీశైలం జలవిద్యుత్‌కేంద్రం ద్వారా ఈ నెల 13 నుంచి విద్యుదుత్పత్తిని ప్రారంభించి 18వ తేదీ నాటికి 15 టీఎంసీల జలాలను కిందికి విడుదల చేసిందని ఆందోళన వ్యక్తం చేసింది. 'శ్రీశైలం జలాశయంలో నిల్వలు 866 అడుగులకు పడిపోగా, కనీస మట్టానికి ఎగువన 72.186 టీఎంసీలే మిగిలి ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో నిల్వలు 540 అడుగులకు తగ్గిపోగా కనీస మట్టానికి ఎగువన 56.65 టీఎంసీలే మిగిలి ఉన్నాయి. గత జనవరి 29 నాటికే ఏపీ తమ వాటా జలాలను పూర్తిగా వాడుకుంది. శ్రీశైలం, సాగర్‌లో మిగిలి ఉన్న నిల్వలు పూర్తిగా తెలంగాణకి హక్కుగా రావాల్సిన వాటా జలాలే'అని తెలంగాణ స్పష్టం చేసింది. తమకు ఇతర నిల్వ సదుపాయాలు లేకపోవడంతో ఉమ్మడి జలాశయాల్లోనే తమ వాటా నీళ్లను నిల్వ చేస్తున్నామని పేర్కొంది.

# కేరళ.. ఇక కేరళం

దిల్లీ

దేవుడి సొంత భూమిగా పిలిచే కేరళ పేరును 'కేరళం'గా మార్చేదిశగా కీలక అడుగుపడింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న ఈ ప్రతిపాదనకు మంగళవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవాతీర్థ్'లో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన తొలి క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు రాష్ట్రపతి కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తీసుకుంటారు. తర్వాత బిల్లును కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెడుతుంది. ఆమోదానికి సాధారణ ఆధిక్యం సరిపోతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో అధికారికంగా పేరు మారుతుంది. పేరు మార్పుపై కేంద్రాన్ని అభ్యర్థిస్తూ ఇప్పటికే కేరళ అసెంబ్లీ పలుమార్లు తీర్మానాలు చేసింది. ఏప్రిల్‌లో కేరళ శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.

**అది అధికారాన్ని ప్రదర్శించే స్థానం కాదు**

సేవాతీర్థ్ భవనమంటే దేశంలో ప్రతిఒక్క పౌరుడి సాధికారతకు కేంద్రమని, అధికారాన్ని ప్రదర్శించే స్థానం మాత్రం కాదని క్యాబినెట్ పేర్కొంది. ఈ మేరకు ప్రత్యేకంగా 'సేవా సంకల్ప్ తీర్మానా'న్ని ఆమోదించింది. ఈ ప్రాంగణంలో తీసుకునే ప్రతిఒక్క నిర్ణయానికి.. 'నాగరిక్ దేవో భవ' (పౌరులే దేవుళ్లు) అనే నమ్మిక స్ఫూర్తినిస్తుందని పేర్కొంది. భారత వృద్ధి ప్రస్థానానికి ఇది సరికొత్త ఆరంభమని, 140 కోట్ల మంది భారతీయుల కోసం దేశాన్ని సరికొత్తగా పునర్నిర్మించే సంకల్పానికిది ప్రేరణనిస్తుందని క్యాబినెట్ ఉద్ఘాటించింది. ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా, పారదర్శకంగా, వివేకంగా పాలనను బలోపేతం చేయాలనేదే ప్రభుత్వ దార్శనికత అని పేర్కొంది. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్ కేంద్రంగా కొనసాగిన ప్రధానమంత్రి కార్యాలయం ఇకపై దేశీయ ఆలోచనలు, ఆధునిక భావాలు, అపరిమిత సామర్థ్యాలతో, ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి అనే భావనను పెంచేలా సేవలందిస్తుందని తెలిపింది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దడానికి, 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి క్యాబినెట్ అంకితభావంతో పనిచేస్తుందని వెల్లడించింది.

ముడి జనపనార కనీస మద్దతుధరను గత సీజన్ కంటే రూ.275 పెంచి క్వింటాలుకు రూ.5,925 చొప్పున చెల్లించడానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదించింది. టెర్మినల్ భవనం విస్తరణ సహా కశ్మీర్‌లోని శ్రీనగర్ విమానాశ్రయంలో రూ.1,677 కోట్లతో అదనపు పనులు చేపట్టడానికి కూడా సీసీఈఏ ఆమోదించింది. గుజరాత్ మెట్రోను గిఫ్ట్‌సిటీ నుంచి షాపుర్ వరకు పొడిగించడానికి, నాలుగు (బిహార్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్) రాష్ట్రాల్లో రూ.9,072 కోట్లతో మూడు రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదించింది.



**ఎన్నికల దృష్టితో కాదు: వైష్ణవ్**

కేరళ పేరు మార్పునకు, ఆ రాష్ట్ర ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరుల సమావేశంలో స్పష్టంచేశారు. ఎన్నికల దృష్టితో కాకుండా క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంటూ వస్తోందని చెప్పారు. ఏ ఎన్నికలూ లేని సమయంలో కేరళలో కొత్త రైలు నడవాలు, వందేభారత్‌లపై నిర్ణయాలు జరిగాయని గుర్తుచేశారు. దేశ ప్రయోజనాల దృష్టితోనే అన్నీ ఉంటాయని చెప్పారు.

**కేరళవాసులను ఆంగ్లంలో ఏమనాలో?: శశిథరూర్**

కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంగ్లంలో కేరళవాసులను ఇకపై ఏమని పిలవాలని ప్రశ్నించారు. వారిని 'కేరళమైట్' అని పిలిస్తే.. అదొక సూక్ష్మజీవి పేరులా ఉంటుందని, 'కేరళమియన్'గా పేర్కొంటే ఆ పిలుపు అరుదైన ఖనిజంలా ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కొత్త పదాల కోసం కేరళ ముఖ్యమంత్రి ఓ పోటీని నిర్వహించాలనుకుంటున్నారేమో అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

**ప్రధాని స్పందించలేదు: రాహుల్**

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

**వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!**

ఇక ఇండో-- యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు



వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

**ఎప్‌స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు**

"నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు" అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్?స్టీన్? కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బీజేపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. "అమెరికా సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యూఎస్?తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించు కున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్?లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు" అని రాహుల్ ఆరోపించారు.

**ప్రజలతో కలిసి పోరాటం**

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభ లో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# చైనా జే-20కి చెక్...

భారత వాయుసేన (ఐఏఎఫ్) తన సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా కీలక యోచనలు చేస్తోంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, రష్యాకు చెందిన ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'సుఖోయ్ ఎస్‌యూ-57' కొనుగోలుపై రక్షణ వర్గాల్లో చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి. చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ అత్యాధునిక యుద్ధ విమానాలను సమకూర్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే, వాయుసేన సుమారు 40 ఎస్‌యూ-57 జెట్లను ఆర్డర్ చేసే అవకాశం ఉందని సమాచారం. గత ఏడాది పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ వాయుసేనతో జరిగిన గగనతల పోరాటాలు భారత రక్షణ వ్యూహకర్తలకు కొత్త పాఠాలు నేర్పాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో ఫైటర్ జెట్లు నేరుగా తలపడే డాగ్‌ఫైట్ కన్నా, శత్రువు కంటపడకుండా దాడి చేసే స్టెల్త్ టెక్నాలజీకే ప్రాధాన్యత పెరిగిందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, రాడార్లకు చిక్కని ఐదో తరం యుద్ధ విమానాల ఆవశ్యకతను ఐఏఎఫ్ గుర్తించింది. ఇప్పటికే చైనా జే-20 పేరుతో



సొంతంగా స్టెల్త్ ఫైటర్‌ను అభివృద్ధి చేసింది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ పాకిస్థాన్‌కు కూడా అందే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో, భారత్ వేగంగా స్పందించాల్సిన అవసరం ఏర్పడింది.

**ఎస్‌యూ-57 ప్రత్యేకతలు ఏంటి?**

రష్యా అభివృద్ధి చేసిన ఎస్‌యూ-57 ఒక శక్తివంతమైన ఐదో తరం మల్టీరోల్ స్టెల్త్ ఫైటర్. శత్రు రాడార్లను ఏమార్చేలా ప్రత్యేకమైన ఏర్‌ఫ్రేమ్ డిజైన్, రాడార్ తరంగాలను శోషించుకునే మెటీరియల్స్‌తో దీనిని నిర్మించారు. సూపర్‌క్రూయిజ్ సామర్థ్యం (ఆఫ్టర్‌బర్నర్ అవసరం లేకుండానే సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించడం), అడ్వాన్స్‌డ్ సెన్సార్ ఫ్యూజన్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. గగనతలం నుంచి గగనతలానికి, భూమిపైకి క్షిపణులను ప్రయోగించే సత్తా దీని సొంతం.

**మధ్యంతర పరిష్కారంగానే..**

భారత్ సొంతంగా 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఏఎంసీఏ) పేరుతో ఐదో తరం ఫైటర్ జెట్‌ను అభివృద్ధి చేస్తోంది. అయితే దీని తొలి ప్రయోగాత్మక ఫ్లైట్ 2028-29లో జరిగి, 2035 నాటికి గానీ వాయుసేనలోకి పూర్తిస్థాయిలో చేరే అవకాశం లేదు. ఈ సుదీర్ఘ కాలంలో ఏర్పడే వ్యూహాత్మక అంతరాన్ని పూడ్చడానికే ఎస్‌యూ-57 జెట్లను ఒక 'బ్రిడ్జింగ్' పరిష్కారంగా భారత్ చూస్తోంది. గత ఏడాది జరిగిన ఏరో ఇండియా 2025లో రష్యా ఈ విమానాన్ని ప్రదర్శనకు ఉంచింది. అయితే, ప్రస్తుతానికి ఈ కొనుగోలుపై ఎలాంటి అధికారిక ఒప్పందం జరగలేదని, కేవలం చర్చల దశలోనే ఉందని రక్షణ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## నేటి నుంచి మోదీ ఇజ్రాయెల్ పర్యటన

దిల్లీ

ద్వైపాక్షిక రక్షణ, వాణిజ్య సహకారాన్ని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం నుంచి రెండు రోజుల పాటు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించడంతోపాటు పశ్చిమాసియాలో ఇతరత్రా ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న దశలో ప్రధాని పర్యటన సాగనుంది. ఇజ్రాయెల్ పార్లమెంటులో మోదీ ప్రసంగించనున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో అనేక అంశాలపై సంప్రదింపులు జరపడంతోపాటు ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో సమావేశం కానున్నారు. రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై ప్రధానమంత్రుల ప్రతినిధి బృందాలు విస్తృతంగా చర్చించనున్నాయి. నెతన్యాహు బుధవారం రాత్రి ఏర్పాటు చేయనున్న వ్యక్తిగత విందులో మోదీ పాల్గొంటారు. గడచిన తొమ్మిదేళ్లలో మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి. చివరిసారిగా ఆయన 2017 జులైలో ఆ దేశాన్ని సందర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని సైతం 2018 జనవరిలో భారత పర్యటనకు విచ్చేశారు. తాజా పర్యటనలో భాగంగా ఇరువురు ప్రధానులూ గాజా పరిస్థితితో పాటు పశ్చిమాసియాకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించనున్నారు. 41 వేల మంది ప్రవాస భారతీయులు ఇజ్రాయెల్‌లో ఉన్నారు. వారితో మోదీ సంభాషించే అవకాశం ఉంది.

## బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

న్యూఢిల్లీ

మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేసే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 14 ఏళ్ల వయసున్న బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాను అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనుందని ఆరోగ్యశాఖ వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సింగిల్ షాట్ గార్డాసిల్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందిస్తారు. ఇది గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ వైరస్‌లోని నాలుగు రకాల (6, 11, 16, 10) ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఒక వ్యాక్సిన్ డోసు తీసుకోవడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాలిక రక్షణ ఉంటుంది. జాతీయ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనుంది. 15 ఏళ్లలోపు వయసున్న బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న గార్డాసిల్-4 అనే వ్యాక్సిన్‌ను రెండు డోసులు అందించాల్సి ఉంటుంది. ఒక్కో డోసు ధర రూ.3,927. అయితే 15 ఏళ్లు పైబడిన బాలికలు మాత్రం మూడు డోసులు తీసుకోవాలి. గార్డాసిల్-4 వ్యాక్సిన్‌ను ఎంఎ?సడీ ఇండియా అనే సంస్థ తయారు చేస్తోంది. ఈ టీకా 2006లో అందుబాటులోకి రాగా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 కోట్ల డోసులను పంపిణీ చేశారు. దీంతో అనేక దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్టు అంచ ─. హెచ్‌పీవీ రకాల వల్ల వ్యాపించే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో ఈ టీకా 93 నుంచి 100 శాతం ప్రభావంతో పనిచేసినట్టు ఆధారాలు ఉన్నాయి.

## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, అమెరికా తన సైనిక శక్తిని పెద్ద ఎత్తున మోహరిస్తోంది. అయితే, ఈ కీలక సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఊహించని సమస్యలతో సతమతమవుతోంది. యుద్ధ సన్నాహాల కంటే ఎక్కువగా.. నౌకలోని మరుగుదొడ్ల వ్యవస్థ విఫలమవడం సుమారు 5,000 మంది సిబ్బందికి నరకం చూపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో సైనిక శక్తిని ప్రదర్శించేందుకు ఈ నౌకను రంగంలోకి దించారు. గత ఏడాది జూన్‌లో సముద్రంలోకి వచ్చిన ఈ నౌక మోహరింపును ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. దీంతో సిబ్బంది దాదాపు 8 నెలలుగా సముద్రంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా శాంతికాలంలో ఆరు నెలలకు మించి డెప్లాయ్‌మెంట్ (మోహరింపు) ఉండదు. ఇది మరో 11 నెలల వరకు కొనసాగితే, అమెరికా నేవీ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన నిరంతర డెప్లాయ్‌మెంట్‌గా రికార్డు సృష్టిస్తుందని రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మాంట్‌గోమరీ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. సుమారు 13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.1 లక్షల కోట్లు) భారీ వ్యయంతో నిర్మించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ ఆధారిత ప్లంబింగ్ వ్యవస్థే ప్రధాన సమస్యగా మారింది. ఇందులో దాదాపు 650 టాయిలెట్లు ఉన్నాయి. ఏదైనా ఒక టాయిలెట్‌లో సమస్య వస్తే, ఆ సెక్షన్‌లోని అన్ని టాయిలెట్లు పనిచేయకుండా పోతున్నాయి. టీ-షర్టులు, తాళ్లు వంటి వస్తువులు పైపుల్లో ఇరుక్కుపోవడం, కొన్నిసార్లు టాయిలెట్ విడిభాగాలు ఊడిపోవడం వంటి కారణాలతో ఈ వ్యవస్థ తరచూ మొరాయిస్తోంది. జనవరిలో ఎన్‌పీఆర్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలుస్తోంది. ఈ సాంకేతిక సమస్యల పరిష్కారానికి నావికా సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. లీక్‌లను అరికట్టేందుకు కొందరు సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పనిచేస్తున్నట్లు సమాచారం. డెప్లాయ్‌మెంట్ గడువును పదేపదే పొడిగించడంతో సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం వారిని మరింత కుంగదీస్తోంది. నౌక కదలికలను రహస్యంగా ఉంచే 'ఘోస్ట్ మోడ్' కారణంగా బయటి ప్రపంచంతో సంప్రదింపులు కూడా పరిమితమయ్యాయి. ఈ ఒత్తిడితో విసిగిపోయిన కొందరు నావికులు, ఈ డ్యూటీ ముగిసిన వెంటనే నేవీని విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యూఎస్‌ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరడంతో రెండు విమాన వాహక నౌకలు మోహరించినట్లు అయింది.

## 'జయలలిత జయంతికి గుడ్‌న్యూస్'

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది. ఫిబ్రవరి 24 (మంగళవారం) తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. "ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో శుభవార్త వస్తుంది. " అని వ్యాఖ్యానించారు.

**పార్టీ నుంచి సస్పెండ్**

మాజీ సీఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, తమిళనాడులో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెల ప్రారంభంలో శశికళ చెన్నైలో తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శశికళ సన్నిహితుడు అరసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము చిన్నమ్మతోనే (శశికళ) ఉన్నామని, ఆమెకు అండగా నిలుస్తామని అరసన్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో శశికళ ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి వీకే శశికళ, ఆమె భర్త నటరాజన్‌కు చాలా నమ్మకమైన మద్దతుదారుడినని చెప్పారు. ఎప్పటికీ అలాగే కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు శశికళ తన మద్దతుదారులతో సమావేశం అవ్వడం, ఇతర పరిస్థితులను బట్టి ఆమె కొత్త పార్టీ పెట్టనున్నారని వార్తలు వినిపించాయి. అందుకు తగ్గట్లుగానే జయలలిత జయంతి నాడు శశికళ పరోక్ష సంకేతాలు ఇచ్చారు.

# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జనగామ జిల్లా/( అక్షర రేఖ ) ఫిబ్రవరి24: జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ /**రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణ రావు. ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు, కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రధమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగ... వీసీ అనంతరం ఎస్.ఎస్.సి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని....6,445 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా




ఉంచాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌లైన్.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని...పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తల్లిదండ్రులు, ప్రజలు, అన్ని వర్గాలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో.... జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. మల్లికార్జున్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారి సంపత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), మున్సిపల్ కమిషనర్, పోస్టల్ శాఖ అధికారులు, జిల్లా రవాణా అధికారి (డి పి ఓ), వివిధ శాఖల అధికారులు, అదనపు డైరెక్టర్ సత్యమూర్తి, ఏసీజీఈటీ టి. రవికుమార్, డీసీఈబీ జనగామ అసిస్టెంట్ సెక్రటరీ మెరుగు రామరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన







ఐటీడీఏ, ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** విద్యార్థుల సమస్యల పరిష్కారంలో టీఎస్ఎస్ఏ కీలక పాత్ర: పీవో వ్యాఖ్యలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) క్యాలెండర్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, టీఎస్ఎస్ఏ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, టీఎస్ఎస్ఏ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘంగా టీఎస్ఎస్ఏ నిలుస్తోందని ప్రశంసించారు. విద్యార్థుల అభ్యున్నతికి సంఘం ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల సంక్షేమానికి పని చేయాలని సూచించారు. అనంతరం టీఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం ఆధ్వర్యంలో సంఘం నాయకులు పీవో బి. రాహుల్‌కు శాలువాతో సన్మానం చేశారు.ఐటీడీఏ కార్యాలయంలో హార్టికల్చర్,ఇంజనీరింగ్ విభాగం అధికారులతో క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి వి.ఉదయ్ ,కార్యనిర్వహణాధికారి మధుకర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్, మారుతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,టీఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, జిల్లా కార్యదర్శి వరద సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

నేటి నుంచి ప్రారంభం అయ్యే పరీక్షలకు
అధికారులు అన్ని ఏర్పాట్లు
ఫిబ్రవరి25 నుండి మార్చ్ 18 వరకు పరీక్షలు
ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాయండి.
జగిత్యాల జిల్లా ఇంటర్మీడియేట్ విద్యధికారి నారాయణ

**జగిత్యాల, ఫిబ్రవరి 24, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకుజరుగనున్నాయి. జగిత్యాల జిల్లాలో జరిగే ఇంటర్ పరీక్షల కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పటు చేసినట్టు జగిత్యాల జిల్లా ఇంటర్మీడియేట్ విద్యధికారి నారాయణ తెలుపుతూ ఈ పరీక్షల నిమిత్తం 4 సిట్టింగ్ స్క్వాడ్ లని 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు అలాగే దాదాపు420 ఇన్విజిలేటర్స్ డ్యూటీ చేస్తున్నారు అని తెలిపారు 30 మంది సీఎస్ లు, 30 మంది డిఓ లు వుంటారు అని తెలిపారు ప్రైవేట్ కాలేజ్ లకు సంబంధించి 12 ఏసీఎస్ లు వుంటారు అని తెలిపారు.ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యా హ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి విద్యార్థిని విద్యార్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే నిర్ధారించుకుని, నిర్ణీత సమయానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. హాల్ టికెట్ తో పాటు అనుమతించిన స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకురావాలి. ప్రతి పరీక్ష కేంద్రాలలో పోలీస్ ల డ్యూటీ లతో పాటు హెల్త్ డిపార్ట్ మెంట్ వారుకుడా వుంటారు అని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రాల్లో సి సి కెమెరాల పర్య వేక్షణలో పరీక్షలు నిర్వహించబడును అని తెలిపారు. ఈ పబ్లిక్ పరీక్షలలో 15123 విద్యార్థులు రాస్తున్నారు అని తెలిపారు ప్రతి ఒక్కరూ పరీక్ష హాల్ లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు లేదా ఏవైనా వాచీలు అనుమతించబడవు అని తెలిపారు విద్యార్థులు



సరైన ప్రణాళికతో చదవడం, పునశ్చరణ చేయడం ఆత్మవిశ్వాసం తో పరీక్షలకు హాజరుకావడం అవసరం.మానసిక ధైర్యం లేదా సహాయం కోసం టెలిమానస్ హెల్ప్ లైన్ నంబర్ 14416 ను సంప్రదించవచ్చు.విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా ఉన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.


# ఫరీద్ పేట్ లో కంపు కొడుతున్న ప్రధాన డ్రైనేజ్ లు..!

డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త దుర్గంధం..
ప్రధాన డ్రైనేజీల్లో దోమలు వృద్ధి .
సలహాలు లేవు, సూచనలు కరువు..

**పాల్వంచ –; ఫిబ్రవరి 24( అక్షర రేఖ న్యూస్);** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ లో ప్రధాన డ్రైనేజీలు మురికి పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. దోమకొండ రోడ్డు లో ఎరుకల దుబ్బ సమీపంలోని ప్రధాన మురికి కాలువ గ్రామ చివరి వరకు ఉన్న ప్రధాన మురికి కాలువ డ్రైనేజీలో మురికి పేరుకుపోయి అటుగా వెళుతున్న వారికి తో పాటు పరిసర ప్రాంతాల నివాస గృహాలకు మురికి కంపుతో అల్లాడుతున్నారు. అత్యధికంగా దోమలు వృద్ధి చెంది ఇతర వ్యాధుల బారిన ప్రజలు పడి దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నామని ఇకనైనా గ్రామపంచాయతీ, పాలకవర్గంతోపాటు, వైద్య సిబ్బంది ప్రజలకు సలహాలు సూచనలతో పాటు పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా



ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అయినా ఫరీద్ పేట్ లో ఇలాంటి పరిస్థితులు తలెత్తడంతో ప్రజలు ప్రధాన కాలువల పరిశుభ్రం చేయడంలో నిర్లక్ష్యంపై చర్చించుకుంటున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు తీసుకోవాల్సిన సలహాలు సూచనలను ఫరీద్ పేట్ లో పలు వార్డుల ప్రజలకు సూచించాలని కోరుతున్నారు. ఉందని



ప్రజలు ఆరోపిస్తున్నారు. పచ్చదనం, పరిశుభ్రతతో పాటు త్రాగునీరు, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు అందించాలని కోరుతున్నారు.

## 27వ కౌన్సిలర్ జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్ ని సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం



**జగిత్యాల, ఫిబ్రవరి 24, అక్షరరేఖ టౌన్ రిపోర్టర్** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 27 వార్డ్ కౌన్సిలర్ గా జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్ గెలుపొందిన సందర్భంగా గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహయ నిధి ఫౌండేషన్ ఆఫీసులో సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సముద్రాల తిరుపతి.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ ఆరేపల్లి అధ్యక్షులు బింగి నరసయ్య, తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆర్మూల ఉమేందర్ చైర్మన్ కల్లెడ నరసింహరాజు తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పల్లికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



**జగిత్యాల, ఫిబ్రవరి 24, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** జగిత్యాల పట్టణం బీట్ బజార్ లో గల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రోజు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు చాలా అట్టహాసంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ చిన్నారుల విద్య లో మొట్టమొదటగా జరిగే వేడుక అని చిన్నారులకు ఇది ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుందని వారికి వారి జీవితంలో ఇది ఒక ప్రత్యేకమైన అనుభూతిగా మిగిలిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో పిల్లల వేషధారణలు, వారి సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురిని ఆకర్షించాయి. వారి చిన్ని చిన్ని ఉపన్యాసాలు ఎంతో ప్రత్యేకంగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ఉపాధ్యాయబృందం, ఫిరోజు, జానకీ రాము, దివ్య, ప్రపుల, స్వప్న , విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖమ్మం భూదాన్ భూముల్లో

గుడిసెల తొలగింపు నిరంకుశ చర్య.
పోలీస్ బలగాలతో పేదలపై ప్రతాపం.
భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ
ఇండ్ల స్థలాలు కేటాయించాలి.
షేక్ బాజీ బాబా (జిల్లా అధ్యక్షుడు)
ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా.




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత పై ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తీవ్రంగా ఖండించారు. భూదాన్ భూముల్లో పేదలు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని దాదాపుగా 650 కుటుంబాలకు పైగా ఇక్కడ నివాసం ఉంటున్నారని, భారీ పోలీసు బలగాలతో ఎటువంటి సమాచారం లేకుండా, జెసిబి లతో కూల్చివేయడం అమానుషమని, ఆయన అన్నారు. భయాందోళన వాతావరణంలో తెల్లవారుజామున 3 గంటల నుండే జెసిబిల సహాయంతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారని, ఇది అన్యాయమైన చర్య, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. పేదల పక్షాన న్యాయపరమైన పోరాటాలకు సిద్ధంగా ఉంటాం. షేక్ బాజీ బాబా (జిల్లా అధ్యక్షుడు) ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా.

## 18,300 మెట్రిక్ టన్నుల గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** కరీంనగర్ జిల్లా,మానకొండూర్ నియోజకవర్గం,తిమ్మాపూర్ మండలం,రామకృష్ణ కాలనీ గ్రామంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 1921.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గిడ్డంగుల సంస్థ అధ్యర్యంలో గోడౌలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు..స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గోడౌన్ నిర్మించాలని సూచించారన్నారు..రాష్ట్రంలో రైతాంగానికి అవసరమైన గిడ్డంగులను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. వీలైనంత తొందరగా గోడౌన్ పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో యస్.ఈ.శ్రీనివాస్,జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు,డీఈ రాజు,కరీంనగర్ ఆర్.యం.శ్రీహరి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# చట్టపరమైన చర్యలకు మాకేం సంబంధం

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలా..? తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లుతారా..? బాధిత ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే ... కాంగ్రెస్ పై నిందలా..? ప్రత్యక్ష వీడియోలు ఉన్నా సీపీఐ నేతలకు కనిపించట్లేదా? చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ కే చెల్లింది.. మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు ఏదులాపురం : అవుట్ సోర్సింగ్ హౌసింగ్ ఉద్యోగినిపై అమర్యాదగా... అనుచితంగా వ్యవహరిస్తూ... దుర్భాషలాడిన ఏదులాపురం మాజీ సర్పంచ్, సీపీఐ ఖమ్మం రూరల్ మండల నాయకులు చెరుకుపల్లి భాస్కర్ పై చట్టపరమైన చర్యలకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లటం ఆ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని 29వ వార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ ఉద్యోగ విధుల్లో భాగంగా సిబ్బందితోపాటు కలిసి వచ్చిన మహిళా ఉద్యోగినిని... వందలాదిమంది చూస్తుండగా చెరుకుపల్లి భాస్కర్ దుర్భాషలాడారని, ఇదే విషయమై ఆమె ఖమ్మం రూరల్



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలతో సహా సోషల్ మీడియాలో తిరుగుతున్నా... స్థానిక సీపీఐ నాయకులు 'మసిపూసి మారేడు కాయ చేయాలని' చూస్తుండటాన్ని తప్పుబట్టారు. జరిగిన ఘటనకు చింతించకుండా అధికార పార్టీ స్థానిక నాయకులపై అవాకులు చెవాకులు పేలుతుండటాన్ని ఖండించారు. మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే... వత్తాసు పలకాలనే రీతిలో సీపీఐ నాయకులు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ ఏదులాపురం నాయకుల కే చెల్లిందన్నారు. సీపీఐపై రాజకీయ కక్షలు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. జరిగిన ఘటనను వక్రీకరించే రీతిలో ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి ఉంది తప్ప... సోషల్ మీడియాలో వచ్చిన ఆ ఘటన వీడియోలు జనం చూశారు...దానిని



సరిదిద్దు కోవాలనే ఇంగితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఏదులాపురం సీపీఐ నాయకులు గుడ్డ కాల్చి మీదేసే ధోరణి మానుకొని..వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ మీద ఆరోపణలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 29వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి,వెంపటి సురేష్, ప్రధ్యుమ్న చారి, నూకల రామ్మోహన్ రెడ్డి, కె. శిరిషా రంజిత్ రెడ్డి, కళ్ళెం శేషిరెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, రామిశెట్టి రమేష్, అశోక్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు అన్నదాన వితరణ



**బొల్లారం మున్సిపల్ ఫిబ్రవరి 24 ( అక్షర రేఖ న్యూస్)** జీహెచ్ఎంసీ 272వ డివిజన్ బొల్లారం, గాంధీ నగర్ కాలనీలో ఫిబ్రవరి 24, 2026న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేరు మీద కే.జే.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత సంవత్సరం ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో.. అంజిరెడ్డి విజయం సాధిస్తే స్వామివారి సన్నిధిలో అన్నదానం చేస్తానని ఆనంద్ కృష్ణారెడ్డి మొక్కుకున్నారు. ఆ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో అంజిరెడ్డి గెలవడంతో, ఈ ఏడాది మొక్కు తీర్చుకుంటూ అంజిరెడ్డి గారి పేరు మీద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మరియు గోదావరి అంజిరెడ్డి దంపతులు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేణు పాల్ రెడ్డి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్ చారి మరియు శ్రీకాంత్ యాదవ్ సురేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైన జిల్లా ఉపాధ్యాయులు



**జగిత్యాల, ఫిబ్రవరి 24, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** ఫిబ్రవరి 28 న జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు జగిత్యాల జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక కావడం జరిగింది. రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు రూపొందించిన పరిశోధన పత్రం సృజనాత్మక బోధన,బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ రూపొందించిన పరిశోధన పత్రాలు ఎంపిక అయ్యాయని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లో తమ ప్రదర్శనను ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని జిల్లా విద్యాశాఖాధికారి రాము, మండల విద్యాధికారులు రాఘవులు, నాగభూషణం అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్...



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** ఈరోజు హైదరాబాద్ సీఎం, డిప్యూటీ సీఎం నివాసాలలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి వైరా నియోజకవర్గ సమస్యలను వారికి వివరించి నియోజకవర్గ అభివృద్ధి నిలులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.. వెంటనే వారు స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు రూపొందించుకోండి త్వరితగతన నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు... వారు స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సానుకూలంగా ప్రత్యేకమైన దృష్టి పెట్టినందుకు సీఎం కి డిప్యూటీ సీఎం కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## వెంకటాద్రి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు కొట్టం శిరీష రెడ్డి



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** మంగళవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిసా కాలనీ కి చెందిన ఆశా వర్కర్ అన్నామణి తండ్రి వెంకటాద్రి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రెడ్డి . ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కొట్టం రంజిత్ రెడ్డి, ఇమ్మాన్యేలు,మల్లేష్, రమేష్, మోషే,నాతనియేలు, భద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...

సీఎస్ రామకృష్ణ రావు
ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు
ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్
సిబ్బంది అందుబాటులో ఉండాలి
పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ
పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు ఎలాంటి సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకుఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసిన 5 వార్డు కౌన్సిలర్ శిల్ప నాగరాజ్ యాదవ్



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 24 ( అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 5వార్డు కౌన్సిలర్ శిల్ప నాగరాజు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని కలవడం జరిగింది.అదేవిధంగా పెద్దమ్మ గూడెం లో పలు సమస్యల గురించి చర్చించిన 5 వార్డ్ కౌన్సిలర్ శిల్ప నాగరాజ్ యాదవ్. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సనుకూలంగా మాట్లాడుతూ నా వంతు సహకారం ఎప్పటికీ మీ గ్రామ అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలపడం జరిగింది

## రాయికల్, మల్లాపూర్ మండలాలలో మామిడి తోటలను పరిశీలించిన శ్యాం ప్రసాద్



**రాయికల్ మండలం అక్షర రేఖ అవషం ఫిబ్రవరి24** బుధవారం రోజున రాయికల్ మరియు మల్లాపూర్ మండలాలలోని మామిడి తోటల ను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ పరిశీలించారు. నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పూత దశలో ఉన్న మామిడి తోటలు నష్టం చెందవని అదేవిధంగా, జొన్న గింజ సైజు నుంచి బటాని గింజ సైజు వచ్చేవరకు మామిడి లో ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి గాలిలో తేమశాతం పెరుగుతుంది. కావున తామర పురుగు,తెల్ల దోమ మరియు తేనె మంచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు పాటించవలసిందిగా తెలిపారు. 1) థియామెథోక్సామ్ 1గ్రతీ లీటర్ వాటర్ మరియు సాఫ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి (శీతీ)2) ఫిప్రోనిల్ మరియు హెక్సాకోనజోల్ 2ఎత్రీ / లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి 3) బైఫెంత్రిన్ 2ఎత్రీ / లీటర్ మరియు ఆంత్రాకోల్ 2గ్రతీ /లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి 4) సొలొమోను 0.4 ఎత్రీ/ లీటర్ మరియు ప్రొపికోనజోల్ 1ఎత్రీ/ లీటర్ వాటర్ కి కలిపి స్ప్రే చేసుకోవాలి. అదేవిధంగా 12:32:16 మిశ్రమ ఎరువు ను 500 గ్రతీ చొప్పున ఒక్క చెట్టుకి మొదలు దగ్గర కాకుండా మొదలు నుండి దూరంగా వేసుకోవాలి. మరియు 12 : 61:0 చెట్టు వయస్సు ను బట్టి ఎరువు వేయాలి.పైన తెలిపిన ఎరువులను బుధవారం నుండి వేసుకోవాలి. ఇలా ఎరువులను వేసినట్లు అయితే అధిక దిగుబడి పొందవచ్చు అని మామిడి రైతులకు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయాలపై గడ్డపోతారం బీజేపీ ఫైర్!



**గడ్డపోతారం మున్సిపల్ ఫిబ్రవరి 24( అక్షర రేఖ న్యూస్)** ఎంపీమాధవనేని రఘునందన్ రావు దిష్టిబొమ్మలు దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. గడ్డపోతారం మున్సిపాలిటీ బిజెపి కన్వీనర్ & అధ్యక్షులు మద్దూరి రాజు ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందినిరసనలో నాయకులు తెలిపిన ముఖ్య విషయాలుతెలంగాణలో బిడ్డకే సీఎం పీఠం" అని ప్రకటించిన మన పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, రఘునందన్ రావు బీసీ అభ్యర్థికే ఓటు వేశారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ నేతలు ముందుగాగ్రహించాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షాలకు మాత్రమే ఓటు వేయాలనే సిద్ధాంతం ఎక్కడా లేదు.కులమతాలకు అతీతంగా రాజకీయం చేయాలి కానీ, అపోజిషన్ పార్టీలో ఉన్నది కూడా బీసీ బిడ్డనే అన్న సోయి లేకుండా కాంగ్రెస్ నేతలు దిష్టిబొమ్మలు తగలబెట్టడం వారి అజ్ఞానానికి నిదర్శనం.ఇకనైనా ఇలాంటి పిచ్చి పనులు, శవయాత్రలు మానుకోకపోతే.. బిజెపి కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నలగండ్ల అశోక్ కుమార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. మాణిక్యం, శక్తి కేంద్రం ఇంచార్జి ఎం.పి. బాలయ్య, ఎన్. ఓంకార్, వడ్ల సత్యనారాయణ, ఎం.పి. దాస్, ఎం.పి. శ్రీకాంత్, గాండ్ల శివప్రసాద్, చిట్కూల్ భాను ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేసిన ఇమామ్ నగర్ గ్రామస్తులు



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 24 ( అక్షర రేఖ న్యూస్)**జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి సోలక్ పల్లి లో రేషన్ బియ్యం పెన్షన్ అంగన్వాడి కేంద్రం ఉన్నందున ఇమామ్ నగర్ ప్రజలు ఇక్కడికి రావడం చాలా ఇబ్బందిగా ఉంది వికలాంగులకు వృద్ధులకు గర్భిణీ స్త్రీలు సోలక్ పల్లి రావడం చాలా అవస్థలు పడడం జరుగుతుంది గత ప్రభుత్వాలు మాటలకే పరిమితం చేతలకు దూరం కావున మా ఇమామ్ నగర్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని మా గ్రామంలోని ఉండే విధంగా ఎంపీ కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో నాయకులు నీరుడి బిక్షపతి వర్ధం శివ గౌడ్ వరుపుల శివశంకర్ రెడ్డి గాదె పోగుల సద్గురు పాల్గొన్నారు

## జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ నాకీర్తి జనార్ధన్ కలిసిన 5 వార్డు యువకులు



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 24 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీలోని నూతనంగా చైర్మన్ పదవి బాధ్యత స్వీకరించిన నాకీర్తి జనార్ధన్ ముదిరాజ్ కలిసిన జిన్నారం మున్సిపాలిటీ 5 వార్డ్ యువకులుఅదేవిధంగా పెద్దమ్మ గూడెం లో పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. అతను సనుకూలంగా నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటదని తెలపడం జరిగింది.

# జాగ్రత్తగా విద్య విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించండి

నాణ్యమైన డేటాను రాష్ట్రానికి అందించండి-
జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని
తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా మండలి

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసిపై 33 జిల్లాలలో ఒక శాంపుల్ సర్వేను రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు 1 నుండి 5వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికిగాను ఏడు మంది రిసోర్స్ పర్సన్ లు హైదరాబాదులో శిక్షణ పొందారు వారు 23 మరియు 24 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఎంపిక చేసిన 194 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోర్సు డైరెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థులతో వారి స్థాయిలోనే మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా టాస్క్ షీట్లను చూపిస్తూ ఎప్పటికప్పుడు వచ్చేటువంటి ట్యాంజేరిన్ అనే యాప్ లో నమోదు చేయాలని తద్వారా జిల్లా మరియు రాష్ట్రానికి నాణ్యమైన డేటా అందుతుంది అని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నిహిత్ రిసోర్స్ పర్సన లు శ్రవణ్ కుమార్, నాగిరెడ్డి, శేషు, సుస్మిత, ఏసుబాబు, స్వాతి, మరియు 134 మంది జిల్లా శిక్షణ సంస్థ విద్యార్థులు మరియు 60 మంది నాలుగు (సెంట్ లారెన్స్, అనిబిసెంట్, ట్రినిటీ మరియు బ్రౌన్స్ )కళాశాలకు చెందిన బిఈడి విద్యార్థులు పాల్గొన్నారు.



## పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం వర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం



**యాచారం ఫిబ్రవరి 24 అక్షర్ రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని కొయ్యడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి లో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం. కృతజ్ఞతలుగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వివిధ రకాల పండ్ల రసాణాలతో అభిషేకం నిర్వహించిన మార్కెట్ చైర్మన్ చిలక రెడ్డి మరియు సభ్యులు వక్తలు రైతులు ఉన్నారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని కలిసి ధన్యవాదములు తెలిపిన పాలకవర్గం. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకమ్మ రెడ్డి మాట్లాడుతూ కొయ్యడ ప్రాంతంలో సర్వేనెంబర్ 160 ఏళ్ళు రాష్ట్ర ప్రభుత్వం 2539 ఎకరాలు పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు వక్తలు నష్టపోయారని చెప్పారు రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని తెలిపారు వీలైనంత త్వరలో శంకుస్థాపన చేపడతామని అన్నారు ఎందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కొంగునేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధికారులకు అందరికీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాలకవర్గం సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి దోమలపల్లి అంజయ్య లక్ష్మీ బండి మసూదన్ రావు గణేష్ నాయక్ మచందర్ రెడ్డి నరసింహ వెంకటేశ్వర్లు గుప్తా ఇబ్రహీంతోపాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ మరియు అధికారులు రైతులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## బలహీన వర్గాల పైన దాడులుసహించేది లేదు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట రాములు....



**పాల్వంచ- ఫిబ్రవరి 24.అక్షర రేఖ న్యూస్:**దాడులు చేస్తూ సహించేది లేదు రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతున్నాయని దాడులు నిలపకపోతే తీవ్ర నష్టం చెల్లించాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట రాములు హెచ్చరించారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగినటువంటి సంఘటన గత ఐదు రోజుల క్రితం మల్లన్న గుడి దర్శనానికి చాకలి కులస్తులైన గణేష్ కుటుంబ సభ్యులు చంద్రమ్మ మౌనిక దర్శనానికి వెళితే మీరు తక్కువ కొలుపులని గుడిమెట్ల ఎక్కదని అదే గ్రామానికి సంబంధించిన సర్పంచి తుకారాం రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చాకలి కులస్తులను దిబ్బంధం చేసి వారిని తన్ని వారిపై దాడి చేసి రెండు నెలల పసి గుడ్డును రెండు నెలల అమ్మాయిని కాళ్లతో తొక్కి ఆ పాపని వారు చంపేయడం జరిగింది ఆ సంఘటన దురదృష్టకరమని వారిపై మర్డర్ కేస్ పెట్టి వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు మ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్నటువంటి హత్యలు పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట్ రాములుహెచ్చరించారు

## పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం వర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం



**యాచారం ఫిబ్రవరి 24 అక్షర్ రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని కొయ్యడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి లో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం. కృతజ్ఞతలుగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వివిధ రకాల పండ్ల రసాణాలతో అభిషేకం నిర్వహించిన మార్కెట్ చైర్మన్ చిలక రెడ్డి మరియు సభ్యులు వక్తలు రైతులు ఉన్నారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని కలిసి ధన్యవాదములు తెలిపిన పాలకవర్గం. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకమ్మ రెడ్డి మాట్లాడుతూ కొయ్యడ ప్రాంతంలో సర్వేనెంబర్ 160 ఏళ్ళు రాష్ట్ర ప్రభుత్వం 2539 ఎకరాలు పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శు భ పరిణామం అన్నారు మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు వక్తలు నష్టపోయారని చెప్పారు రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని తెలిపారు వీలైనంత త్వరలో శంకుస్థాపన చేపడతామని అన్నారు ఎందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కొంగునేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధికారులకు అందరికీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాలకవర్గం సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి దోమలపల్లి అంజయ్య లక్ష్మీ బండి మసూదన్ రావు గణేష్ నాయక్ మచందర్ రెడ్డి నరసింహ వెంకటేశ్వర్లు గుప్తా ఇబ్రహీంతోపాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ మరియు అధికారులు రైతులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధి మహిళ వార్డు మెంబర్ ఘోర అవమానం

అసభ్య పదజాలంతో దూషించిన ఇతర వార్డు సభ్యురాలు
భర్త: దీనికి వత్తాసు పలికిన కొందరు వార్డు సభ్యులు::



**పాల్వంచ మండలం ఫిబ్రవరి 24. అక్షర రేఖ న్యూస్:** వివరాలకు వెళ్తే కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిధిపేట గ్రామంలో వింత సంఘటన చోటు చేసుకుంది. నిన్నటి రోజున గ్రామంలో ఉపసర్పంచి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాల్వంచ మండల సమాచార గ్రూపులో ఫోటోలు పెట్టినందుకు గ్రూప్ అడ్మిన్ ఫోటోలు తీసేసినందున దానికి ప్రతికారంగా వార్డు సభ్యురాలు భర్త ఫోన్ చేసి ఇబ్బంది పెట్టినందున వారిని ఎవరు నాకు ఫోన్ చేయొద్దని చెప్పేసి ఫోను ఆఫ్ చేయడం జరిగింది. వారందరూ ఒకే దగ్గర ఉండి లంచ్ ఏర్పాటు చేసుకుని తినటం వలన అక్కడికి అదే గ్రామానికి చెందిన మిరుదొడ్డి సుధాకర్ పిలిపించుకొని మన ఊరు మన బాధ్యత గ్రూపులో వార్డు సభ్యురాలు భర్త పై తీవ్ర ఆరోపణలు చేసినందుకు అతడు ఖండించాడు. దీనికి అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు భర్త తీవ్రమైన అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ నానా ఇబ్బందులు గురి చేసినందున అతనిపై పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దాన్ని తీరా ఈరోజు ఉదయం గ్రామపంచాయతీ ముందట ఎందుకు తిట్టావు అలాంటి అసభ్య పదజాలం అని నిలదీసి అడుగుతే మరి వార్డు సభ్యురాలు భర్తపై, ఆమె మరిదిపై కొట్టడం మరి వార్డు సభ్యులు అతనికి వత్తాసు పలికి అందులో మరో యువజన అధ్యక్షులు కూడా వత్తాసు పలకడం చేర్చనీయంగా గ్రామంలో మారింది. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి రిజర్వేషన్లు ఖరారు చేసిన ఇలాంటి దుర్మార్గులపై చర్య తీసుకోవడం లేదు. మరి అలాంటి వారికే వత్తాసు పలుకుతున్న ఇలాంటి వార్డు సభ్యులు మరియు యువజన అధ్యక్షులు తీవ్రంగా గుణపాఠం చెప్పాలని ఆ మహిళ వార్డు సభ్యులలో ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి రోజున భవన్ పెట్ గ్రామంలో వార్డు సభ్యుల మరియు శిక్షణ జరుగుతే మహిళలను కింద కూర్చుండ పెట్టినందుకు ఎంతో రాదంతం చేసి గ్రూపులో మెసేజ్లు పెట్టడం జరిగింది. మరి భర్తపై ఎందుకు కఠినమైన చర్యలు కు సిద్ధం ఎందుకు కాలేరు. అంటే నిజాన్ని బయటకు తీయడము వారికి నచ్చలేదేమో అందుకే ఇలాంటి విమర్శలు మహిళను హింసపరచడం చట్టపరిధిలోకి తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ.



**మందమర్రి, ఫిబ్రవరి 24 (అక్షర రేఖ ప్రతినిది).** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన 9వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి పలు అవార్డులు సాధించారని మాస్టర్ జెట్టి కృష్ణ, మాస్టర్ హరికృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రి పట్టణ సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ రాయలింగు చేతుల మీదగా బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, చిన్న వయసు నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ జెట్టి కృష్ణ మాట్లాడుతూ కుంపు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కుంపు పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జెట్టి కృష్ణ ను విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసిన చైర్మన్ జనార్ధన్ 5 వార్డు కౌన్సిలర్ శిల్ప నాగరాజ్ యాదవ్



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 24 ( అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 5వార్డు కౌన్సిలర్ శిల్ప నాగరాజు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని కలవడం జరిగింది.అదేవిధంగా పెద్దమ్మ గూడెం లో పలు సమస్యల గురించి చర్చించిన 5 వార్డ్ కౌన్సిలర్ శిల్ప నాగరాజ్ యాదవ్. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సనుకూలంగా మాట్లాడుతూ నా వంతు సహకారం ఎప్పటికీ మీ గ్రామ అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలపడం జరిగింది

## అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ



**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి24** అల్లీపూర్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్-2లో మంగళవారం 'ఆరోగ్య లక్ష్మి' కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం మరియు తదితర సేవలపై ఆమె సమీక్షించారు. అనంతరం ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాలామృతం ప్యాకెట్లు మరియు కోడిగుడ్లను సర్పంచ్ స్వయంగా చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం తల్లులు తమ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రజిత, మేఘమాల ఏఎన్ఎం జ్యోతి వార్డ్ మెంబర్ మందుల రాధ, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ లో భారీ వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న



**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి అల్లీపూర్ గ్రామంలోని మక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని మాజీ ఎంపీటీసీ బాలె చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చే సమయంలో వర్షం పడటంతో పంట నేలపాలై రైతులు భారీగా నష్టపోయారని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు వెంటనే గ్రామంలో పర్యటించి, దెబ్బతిన్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన నష్టపరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులకు ఈ నష్టం కోలుకోలేని దెబ్బని, ప్రభుత్వం ఉదారంగా స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ




**జగిత్యాల, ఫిబ్రవరి 24, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి విద్యార్థులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ చేసారు.మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రారంభంతో గ్రామీణ విద్యార్థులకు మేలుకలిగిస్తుంది జిల్లా విద్యాధికారి కె.రాము. ఈ సందర్భంగా డి.ఈ. వో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభంతో ప్రాథమిక విద్య మరింత బలోపేతం అవుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు ఎల్కేజీ, యూకేజీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించబడుతున్నాయని ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో, సమగ్ర ప్రణాళికలతో పనిచేస్తోందని వివరించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, సర్పంచ్ నల్లాల స్వామిరెడ్డి, ఎఎపిసి చైర్మన్ చిలుక విజయ, ఉపసర్పంచ్ చల్ల మహేష్ రెడ్డి, విడిసి చైర్మన్ చిలుక సంజీవ్, కార్యదర్శి నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపెల్లి సతీష్, ఉపాధ్యాయులు కొంగరి సాయికృష్ణ, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, పసుల సునీత, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండల శాఖ పిఆర్టియు ఆధ్వర్యంలో

**20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులకు ఘన సన్మానం..**

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఫిబ్రవరి 24 వైరా** వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖ ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ లయన్ కంటి ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి నేత్రదానం ప్రసాదించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నిలిపిన ఉంద్రు శ్యాంబాబు ఎన్నికలలో 20వ వార్డు కౌన్సిలర్ గా నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందటం నిజంగా వారి సేవా భావానికి తాత్కారమని తెలియజేశారు. మనం ఒకరికి సహాయం, సేవ చేస్తే అది ఏదో ఒక రూపంలో భగవంతుడు మళ్ళీ మనకు బహుమతిగా ఇస్తాడు అనటానికి శ్యాంబాబు వరలక్ష్మి వారి విజయం ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు.





పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా వైరా మండలంలోని అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషమైన కృషి చేశారని కొనియాడారు. లయన్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులతో నాకు చాలా సత్సంబంధాలు ఉన్నాయని, ఈ రోజున మా విజయానికి అభినందనలు తెలియజేయడం కోసం ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, మహిళా సీనియర్ బాధ్యులు సునీత, సరస్వతి రూప, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, ఊరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను ఆదుకుందాం...

**డాక్టర్ కాపా మురళీకృష్ణ.**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఫిబ్రవరి 24 వైరా** వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని వృద్ధాప్యంలో వారికి చేయూతనందించాలని ఫాస్ట్ జిల్లాగవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరాలోని గొల్లపూడి లో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహం నందు లయన్ ఉంద్రు శ్యాంబాబు తండ్రి అయిన ఉంద్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనందరావు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన వృద్ధుల ను అత్యంత శ్రద్ధగా వారి ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరు వృద్ధులకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24, అక్షర రేఖ :** మంగళవారం రోజున ఇల్లందకుంట మండలం ఇల్లందకుంట, బూజునూరు, చిన్నకోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లందకుంటలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచడం వల్ల సుమారు 350 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని. కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరితో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి, సీతారాములు దంపతులకు ఘన సన్మానం..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఫిబ్రవరి 24 వైరా** 13వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు కి అభినందనలు తెలిపి పిఆర్టియు వైరా మండల శాఖ సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు మాట్లాడుతూ 13వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించి ఉపాధ్యాయ పక్షపాతిగా ఎల్లప్పుడూ నిలిచే ముళ్లపాటి విజయ సీతారాములు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సీతారాములు మాకు ఎప్పుడు కుటుంబ సభ్యుడిలా ఉండి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సహకారం అందిస్తూ ఉంటారని భవిష్యత్తులో కూడా అదే విధంగా వారి సేవలు మాకు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మహిళా సీనియర్ బాధ్యులు నరసింహారావు, మండల సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి.సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 54 పతకాలతో భద్రాద్రి

**క్రీడాలలో రాష్ట్రంలో ప్రత్యేక స్థానం భద్రాద్రి**

**కొత్తగూడెం జిల్లా క్రీడాకారుల ప్రతిభావికాసం**

**క్రీడాకారులను అభినందంచిన జిల్లా కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని పేర్కొన్నారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పతక విజేతలను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని, పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు, శిక్షకులు, పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ మరియు మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కొమరారం వెంకటనారాయణ (ఏఎస్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజిలాల్ (పీడీ), నాగలక్ష్మి (పీడీ), చైతన్య (పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కుల దురంకారంతో పసి పాప ప్రాణం తీసిన అగ్రకుల దొరలను వెంటనే అరెస్టు చేయాలి



**యాచారం ఫిబ్రవరి 24 అక్షర్ రేఖ ప్రతినిధి** కుల గజ్జి తో మత ఉన్మాదంతో మూడు నెలల పసిపాపను బలి తీసుకున్న అగ్రకుల దొరలను వెంటనే అరెస్టు చేయాలి శిక్షించాలి లని ఈరోజు నంది వనపర్తి అంబేద్కర్ జన సంఘం ఆధ్వర్యంలో విగ్రహాల ముందు ఇటీవల నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర జాతరలో మూడు నెలల పసి పాపను బలిగొన్న దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ పాపకు ఆత్మశాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయికంటి విజయకుమార్. పి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య. అంబేద్కర్ విజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎంజాల అంజయ్య మూడో వాడి నెంబర్ మొహమ్మద్ బాబర్ తొమ్మిదో వార్డ్ మెంబర్ కొండాపురం సంధ్య నాగరాజ్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు టైలర్ జంగయ్య ముత్యాలు రా వెంకటరమణ ఐదో వాడు మాజీ మెంబర్ గడ్డం దయాకర్, జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు పేరుమండ్ల మధుకర్ అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి ముత్యాల సతీష్ ప్రచార కార్యదర్శి ముత్యాల శేఖర్ గాంధీవంశీ ఆటల కార్యదర్శి ముత్యాల సాయికుమార్ సభ్యులు నిఖిల్ అరవింద్ జై భీమ్ యోజన సంఘం కోశాధికారి భూపతి శ్రీశైలం ప్రచార కార్యదర్శి భూపతి నందు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి సర్పంచ్ అనిత



**యాచారం ఫిబ్రవరి 24 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని గ్రామ సర్పంచ్ మస్కు అనిత నేతృత్వంలో వార్డు సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి ఆసుపత్రిలో ఉన్న సమస్యలను హాస్పిటల్లో సోపడేంట్ డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్లు వృద్ధుల శాంతి కుమారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి జూష్ట్రషి నుండి కి ఎష్ట్రషి మారిన క్రమంలో సిబ్బంది మరియు సౌకర్యాలపై కల్పించడం కోసం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వైద్య విధాన పరిషత్ కు లేఖ రాసినట్టు తెలిపారు ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో శిశు మరణం పై హారతిశారు ఆసుపత్రిలో సదుపాయాలు కల్పించడం కోసం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రయత్నం చేస్తామని అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లు సిబ్బంది ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు గత రెండు మూడు నెలల రోజుల నుండి యాచారం గ్రామంలో వీధి కుక్కల కాటు కేసులు పెరుగుతున్నాయని దీనిపై అధికారులు చర్యలు తీసుకొని వీధి కుక్కల సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్తో వార్డు సభ్యులు సహిద్బాయి జోగు అంజయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుపు నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్కు రమేష్ చింతుల్ల. సాయిలు, పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి 7వ వార్డ్ లో

**దాసంజనేయ సమేత భవాని శంకర దేవాలయం లో**

**7వ వార్డ్ కౌన్సలర్ పణితి సైదులు ప్రత్యేక పూజలు..**

**పనితి సైదులుకి ఘన సన్మానం..**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఫిబ్రవరి 24 వైరా** వైరా బ్రాహ్మణపల్లి 7వ వార్డ్ లో ఉన్న దాసంజనేయ సమేత భవాని శంకర దేవాలయం లో 7వ వార్డ్ కౌన్సలర్ పణితి సైదులు ఆలయ పూజ కార్యక్రమ లో పాల్గొని అనంతరం పణితి సైదులు సన్మాన సభ లో పాల్గొన్నారు. చెరుకూరి చలపతి రావు ,పోటు మధు పైడిపల్లి నాగేశ్వరావు చావా నాగేశ్వరావు ఇక్కడకు వచ్చిన అందరికి అభినందనలు,, మనము ఈ రోజు" పణితి సైదులు పోయినా టర్ములో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో విజయవంతం గా గెలిపించండం జరిగింది " "పణితి సైదులు ని సన్మానించుకోవడం అది మన అందరి అదృష్టం గా కుల మతాలకు అతీతంగా సన్మానించుకుంటున్నాము, మన వార్డులో ఏ సమస్య ఉన్న నేనున్నా అంటూ ముందుకు వస్తారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి శ్రీనివాసరావు సరిపూడి కోటేశ్వరరావు పైడిపల్లి శ్రీనివాసరావు గన్నమనేని రామారావు. వారితో పాటు ఇక్కడ గుడికి వచ్చిన.. మహిళా భక్తులందరు ఈ సన్మాన సభలో పాల్గొని విజయవంతం చేసారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు..

**మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్**





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ తల్లాడ ఫిబ్రవరి 24** తల్లాడమండల పరిధిలోని మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ రాబోయే వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు చెరువు కట్ట కింద ఉన్న బావికి మోటార్ బిగించి గ్రామంలో మంచినీటిని సరఫరా చేసేందుకు మంగళవారం సమాయత్తం అయ్యారు, వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ముందస్తు ప్రణాళికతో సర్పంచ్ చేపట్టిన ముందస్తు చర్యలకు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధారావత్తు యశోద, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, తల్లాడ మండలం ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య, గ్రామ పంచాయతి సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 24** 24-02-2026 తేదీన తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీపీఓఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైనమిక్ కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ గారు, అలాగే జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. తేజశ్రీ గారు తమ శుభహస్తాల ద్వారా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జిల్లా కమిటీకి గొప్ప గౌరవంగా నిలిచింది. వారి ప్రేరణాత్మక సందేశాలు సభ్యుల్లో సేవాస్ఫూర్తిని మరింత పెంపొందించాయి.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి & జిల్లా ప్రధాన సలహాదారు ఎల్. రాంచందర్ గారి మార్గదర్శకత్వంలో జిల్లా అధ్యక్షులు ఎ. వేణుమాధవ్ గారు, జిల్లా కార్యదర్శి సౌమ్య శారోన్ గారు, ఖజానా అధికారి శ్రీమతి బి. లక్ష్మి గారు, కార్యనిర్వాహక అధ్యక్షులు బి. మురళి మోహన్ గారు, ఉపాధ్యక్షులు శ్రీమతి శశికళ గారు, ప్రచార కార్యదర్శులు ఎ. అజయ్ కుమార్ గారు మరియు ఎ. శ్రీలక్ష్మి గారు, సంయుక్త కార్యదర్శి జి. పద్మ గారు మరియు జిల్లా కమిటీ సభ్యుల సమన్వయంతో ఈ కార్యక్రమం అత్యంత క్రమబద్ధంగా విజయవంతమైంది. ఈ ఆవిష్కరణ వేడుక సంఘం ఐక్యత, సమిష్టి కృషి మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.

# తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం..

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం**
**వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి -24** తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటీ పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలీస్ అధికారుల సహాయంతో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన వారి నిర్మాణాలు మినహాయించి మిగిలిన అక్రమ నిర్మాణాలను తొలగింపు చేశామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో ఎవరికి ఎటువంటి అలాట్మెంట్ ప్రభుత్వం చేయలేదని , ప్రభుత్వం ఏకపక్షంగా పేదల ఇండ్ల నిర్మాణాలు కూల్చి వేస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలలో వాస్తవం లేదని, పలు మార్లు రికార్డులు పరిశీలించి విచారణ చేసిన తర్వాత తెలంగాణ భూదాన్ బోర్డు ఆదేశాల మేరకు నేడు ఆక్రమణల తొలగింపు చేపట్టామని అన్నారు. జనవరి 17, 2026 నాడు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆక్రమణదారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోమని తెలిపినందున, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూ దాన్ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి నేడు చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అట్టి భూములలో కేజీబీవీ, ఆదర్శ పాఠశాల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన 10 ఎకరాలు కాకుండా ఎటువంటి కేటాయింపులు చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనం మాత్రమే చేసుకుందని, ఈ భూమి భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓసి ల మహా ధర్నాకు అనూహ్య స్పందన

**విజయవంతం చేసిన ఓసి ఐకాస జాతీయ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు,**
**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24, అక్షర రేఖ :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సంపూర్ణంగా పటిష్ట అమలుకు జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ, రైతుకు గిట్టుబాటు ధరకు రైతు భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలనే ప్రధాన డిమాండ్లతో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయిలో నిర్వహించిన ఓసి ల మహాధర్నాకు అనూహ్య స్పందన లభించిందని. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఓసి జేఏసీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డిలు మంగళవారం నిర్వహించిన ఢిల్లీ ఆంధ్రభవన్ మీడియా సమావేశంలో తెలిపారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అసత్య ప్రచారాలు చేస్తున్న కుట్రలను సాగానివ్వబోమని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు పలువురు ఓసి ఐకాస జాతీయ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఓసి పేదల న్యాయమైన డిమాండ్ల సాధనకు సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఓసిల మహాధర్నా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ఓసి ఐకాస రాష్ట్ర నాయకులు మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓసి ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, జాతీయ చైర్మన్ నల్లా సంజీవ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడి శెట్టి పశుపతి, జేఏసీ గౌరవ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గంగు ఉపేంద్ర శర్మ, బుస్సా శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని స్పష్టం చేశారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓసి ల జనాభా 22 శాతం ఉంటుందని ఇందులో సయ్యద్, పఠాన్ లు ఉన్నారని. స్వార్థ రాజకీయ ప్రయోజనాల ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లను పలుచన చేయాలనే కుయుక్తులను సాగనివ్వబోమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓసిలకు నేటికీ రాజకీయ రిజర్వేషన్లు లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం ఎదుటివారి ఆర్థిక, అంగ బలం ముందు ఓసి అభ్యర్థులు సరితూగ లేక జనరల్ స్థానాల్లో కనీసం 20 శాతం సీట్లు కూడా గెలుచుకోలేక పోతున్నారని పోలాడి రామారావు తోపాటు ఐకాస నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాలతో ఓసిలకు నేటికీ తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలన్నదే తమ ఓసి జేఏసీ ధ్యేయమని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్లు ఓసి లకు కూడా కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని, ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఆ వర్గాల వారితోనే వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లలో పేదలకు సంపూర్ణ న్యాయం జరగడం లేదని. అందువల్ల అన్ని వర్గాల పేద విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో న్యాయం కోసం అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ పద్ధతి అమలు చేయాలని. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. రైతుల భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించటానికి రైతు భాగస్వామ్యంతో ప్రత్యేక చట్టం తేవాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకంను వ్యవసాయ రంగంతో అనుసందానించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందు కోసమే దేశ రాజధాని ఢిల్లీ వేదికగా ఈనాటి ధర్నా నిర్వహించామని వెల్లడించారు. తాము వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించినా ఏ ఒక్క రాజకీయ పార్టీల ఓసి ప్రజాప్రతినిధులు హాజరకాకకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి రాబోయే ఎన్నికల్లో మా దెబ్బకు అబ్బో అనే విధంగా దీటుగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ఓసి ఐకాస జాతీయ, రాష్ట్ర నాయకులు, పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో పాటు సుమారు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు చందుపట్ల నరసింహా రెడ్డి , జాతీయ కార్యదర్శి గొట్టెముక్కుల ప్రభాకర్ రెడ్డి, ప్రవాసాంధ్రుల ఓసి ఐకాస నాయకులు కూరతోట సురేందర్ రెడ్డి, రావుల నరసింహరెడ్డి పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని ఆరు నెలలు గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వాలను స్పందింప జేస్తామని హెచ్చరించారు పోలాడి రామారావు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు.

## ఖమ్మం దానవాయిగూడెం పార్క్ వాసులు, దుమ్ము, ధూళి, రోడ్ల మరమ్మత్తుల పై మేకల నారాయణ బోర్డు వద్ద ధర్నా.




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ,24 ఫిబ్రవరి** ఖమ్మం దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులు మేకల నారాయణ బోర్డు దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో శాబాసు వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ, మా ఏరియా లో గుంతలు పడిన రోడ్ల నుండి వచ్చే దుమ్ము, దూళి సమస్య గురించి, మున్సిపల్ కమిషనర్ కి, ఖమ్మం జిల్లా కలెక్టర్ కి, పొల్యూషన్ బోర్డుకి, ఆర్టిఏ అదికారి కి, మంత్రి కి లెటర్ ఇవ్వటం జరిగినది, కానీ ఇంత వరకు ఎవరి నుంచి కూడా స్పందన లేదు. మా ఏరియా వాసి అయిన గంద్ర వెంకటేశ్వర రావు, ఈ డస్ట్ వల్ల ఊపిరితిత్తులు పాడైపోయి చనిపోవడం జరిగింది. పెద్దవయసు వారు, చిన్న పిల్లలు ఈ డస్ట్ వల్ల తరచు హాస్పిటల్స్ చుట్టూ తిరగడం జరుగుతుంది. ఇంకా ఈ డస్ట్ కి మా ఏరియా వాళ్ల ప్రాణాలు బలికాకూడదని, ఈ సమస్య మీద సంఘటితంగా, పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దామని, ఏరియా వాసులం అందరం నిర్ణయించుకొని, ఈ రోజు మేకల నారాయణ బోర్డు దగ్గర వాహనాలను నిలిపివేసి, మాకు న్యాయం కల్పించాలని ధర్నా చేయడం జరిగిందని, మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో దానవాయిగూడెం పార్క్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాల ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఎక్కటి సంజీవరెడ్డి

**కరీంనగర్ జిల్లా అధ్యక్షులు**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24, అక్షర రేఖ :** మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాదులో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ఉద్యమకారులను ఈ నెలలోనే తీపి కబురు వినిపిస్తామని చెప్పడం జరిగినది, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులైన మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సోమవారం హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన పిటిషన్ పై హైకోర్టులో ఇంటి స్థలాలు, పెన్షన్ జడ్జిమెంట్ అనుకూలంగా రావడం శుభసూచికం అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి తీర్పు రావడం పై తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కు ఇంకా రావాల్సిన పథకాలు ఒక్కొకటి త్వరలో ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమార్ స్వామి, పాకాల మల్లారెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైకుంఠం, ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు, బాబురావు, మిల్కూరు మల్లారెడ్డి, నాగిరెడ్డి, కూనమల్ల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లాడి మల్లారెడ్డి, నీల నాగరాజు, కనవేని సతీష్, అక్కపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి

**సీఎస్ కె.రామ కృష్ణ రావు**

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి.పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## బపర్ జోన్ పేరుతో ఇండ్ల తొలగింపును ఆపాలి

**సీపీఐ (ఎమ్ఎల్) సీపీ రెడ్డి పార్టీ**
**జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్ :** మూసి సుందరీకరణలో భాగంగా బపర్ జోన్ పేరుతో పేదల ఇండ్లను కూల్చాడ నీ తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ‘ మూసి నది మురికి కూపంగా మారిన నేపద్యంలో ప్రక్షాళన,

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com